పెండింగ్ పనులు పూర్తి చేయాలి

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఫతేనగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అభివృద్ధి పనులు జరగడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఉదయం కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, మూసాపేట సర్కిల్ అధికారులతో కలిసి ఆయన ఫతేనగర్ డివిజన్ పరిధిలోని శ్మశాన వాటికలను సందర్శించారు. గౌతమీనగర్, ముస్లిం శ్మశాన వాటిక వద్ద సీసీ రోడ్డు, హిందూ శ్మశాన వాటిక వద్ద పెండింగ్ పనులు, ఎస్సీల శ్మశానవాటిక వద్ద బోర్, ప్రహరీ ఏర్పాటు చేసి మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శ్మశానవాటికల అభివృద్ధికి శ్రీకారం చుట్టి పనులను కూడా ప్రారంభించామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులన్నీ పెండింగ్‌లో పడి శ్మశాన వాటికలు మరింత దయనీయంగా మారాయని ఆవేదనను వ్యక్తం చేశారు. రాజకీయాల కన్న ప్రజల కష్టాలు తనను కలచి వేస్తున్నాయని, అధికారులు స్పందించి పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కంచి భిక్షపతి, అంబటి శ్రీను, కూతాటి రాములు, సుధర్శన్ రెడ్డి, కన్నయ్య, కంచి మహేందర్, కంచి స్వామి, దత్తారావు, శశి, గోపి, రాము, కీర్తి, రాజ్‌కుమార్, సతీష్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.


శ్మశాన వాటికలో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

'లక్ష డప్పులు, వేయి గొంతులు' పోస్టర్ ఆవిష్కరణ


మహా ప్రదర్శన పోస్టరును ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్పొరేటర్ నర్సింహయాదవ్, నాయకులు

ఓల్డుబోయినపల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'లక్ష డప్పులు, వేయి గొంతులు' దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కూకట్‌పల్లి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు, ఓల్డుబోయినపల్లి డివిజన్ ఇన్‌చార్జి మంద మధూకర్ మాదిగ మాదిగలకు పిలుపు నిచ్చారు. హస్మత్‌పేట అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమానికి మద్దతు పలికిన ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్‌రావు, డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, ఎమ్మార్ పీఎస్ నాయకులతో కలిసి డప్పు కొడుతూ మహా ప్రదర్శన పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ.. మాదిగ జాతి అస్తిత్వమైన డప్పుతో మన గుండె చప్పుడును ఈనెల 7న ప్రపంచానికి వినిపించ బోతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు పరుచుకునేందుకు మాదిగలంతా లక్షల్లో తరలి రావాలని మాదిగలకు పిలుపు నిచ్చారు. పోస్టరు ఆవిష్కరణలో పాల్గొని మహాప్రదర్శనకు మద్దతు తెలిపిన కార్పొరేటర్ నర్సింహయాదవ్, డివిజన్ నాయకులతో తన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు బ్యాగరి నరసింహ, డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రియాదగిరి మాదిగ, నాయకులు గడ్డం నర్సింహ, మేకల హరినాథ్, రాజుగౌడ్, శ్రీను, పోచయ్య, నవీన్‌కుమార్, శ్రీను యాదవ్, విష్ణు, బసవప్ప, గిరి, పవన్, రంజిత్‌కుమార్ రమేష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆరియాకు కేఎస్‌జీ ఆసరా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఎనిమిదేళ్ల టెన్నిస్ ప్లేయర్ ఆరియాకు కంకణాల స్పోర్ట్స్ గ్రూప్ (కేఎస్‌జీ) తోడ్పాటు అందించడానికి ముందుకొచ్చింది. వచ్చే పదేళ్లపాటు ఆరియా ఆడే ప్రతి టోర్నమెంట్‌కు తాము స్పాన్సర్‌గా వ్యవహరించనున్నామని ఆ గ్రూప్ యజమాని అభిషేక్ రెడ్డి తెలిపారు. ఆరియాలోని ప్రతిభ, దేశంలో టెన్నిస్‌కు పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా తాము ఈ స్పాన్సర్‌షిప్‌ను అందిస్తున్నామని అభిషేక్ చెప్పారు.

'ప్రజాపాలనలో దూసుకుపోతున్న ప్రభుత్వం'

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద రోజువారి కార్యచరణలో భాగంగా పలువురిని కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమం, ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రగతిపథంలో నడుస్తోందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సరస్వతీ విద్యామందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): సరస్వతీ విద్యామందిర్‌లో 1998-99లో పదోతరగతి చదువుకున్న నాటి విద్యార్థులు ఒక్కచోటకు చేరారు. నాటి బాల్యస్మృతులను గుర్తుకు తెచ్చుకొంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం కళ్యాణ్‌నగర్‌లోని పాఠశాలలో నిర్వహించారు. విజ్ఞానభారతి స్వచ్ఛంద సేవాసంస్థ (విద్యారంగం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతీ విద్యామందిర్ బాలానగర్ విభాగం కళ్యాణ్‌నగర్‌లో 1983లో ప్రారంభమైంది. పాఠశాల ప్రారంభం నుంచి 42 సంవత్సరాల ప్రస్థానంలో బోధకురాలు సుజాత ఎంతోమంది విద్యార్థులకు విద్యాలయం ద్వారా కొత్త జీవితాన్ని అందించించారని పూర్వ విద్యార్థులు తెలిపారు. విజ్ఞాన భారతి ప్రధాన కార్యదర్శి ఎస్.పాపారావు మాట్లాడుతూ.. మాతృభాషను మర్చిపోకుండా జీవిత ప్రస్థానానికి ఉపయోగపడే అన్ని విద్యలను నేర్చుకుంటూ వికసిత భారత్-2047 లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సరస్వతీ విద్యామందిర్‌లో అనేక సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించిన హైమావతి, గిరిజాకుమారి, నాగమణి, సంధ్యారాణి, లక్ష్మీ కోటేశ్వరి, విమల, నాగ్యజ్యోతి, అరుంధతి, రేఖ, పీవీ రావు, వెంకటేశ్వరరావును పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో కోశాధికారి కె.యుగందర్, విజ్ఞాన భారతి న్యాయ సలహాదారులు రామకృష్ణమా చార్యులు పాల్గొన్నారు. రేపటి బంగారు భవిష్యత్తుకు విద్యుత్ రవాణా సాధనాలు ఉపయోగించాల్సిన ఆవశ్యకత వివరిస్తూ ఎ.డీ.ఎమ్.ఎస్ కంపెనీ ప్రతినిధులు అనిల్‌కుమార్ బృందం నిర్వహించిన మిమిక్రీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఆశా వర్కర్లకు అండగా ఉంటాం


కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు

బాలానగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కరోనా క్లిష్ట పరిస్థితిల్లో ఆశా వర్కర్లు అందించిన సేవలు వెల కట్టలేనివని, అటువంటి ఆశా వర్కర్లకు ఎలాంటి కష్టం వచ్చినా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రజలు సోకే వ్యాధులను గుర్తించడం, వారికి వైద్య పరీక్షలు చేయించి చికిత్స అందించడంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు కీలక పాత్రను పోషిస్తున్నారన్నారు. స్త్రీలు గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యే వరకు వారి బాగోగులు చూసుకుంటున్నారని అన్నారు. ఆశా వర్కర్లకు ఎలాంటి కష్టం వచ్చిన అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వినోద్, సూపర్ వైజర్లు స్వరూప, యామిని, రవికుమార్, బాలానగర్ మండల పరిధికి చెందిన్ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ



క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ ప్రారంభోత్సవంలో కిషోర్ రెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లిలోని అమోర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కేన్సర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హాస్పిటల్ ఎండీ డా.కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ.. క్యాన్సర్ బాధితులకు ఇళ్ల వద్దకే వెళ్లి చికిత్సలు అందించే యోచనలో ఉన్నామని, లాస్ట్ మైల్ సర్వీస్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. క్యాన్సర్‌పై అవగాహన, వ్యాధిని గుర్తించడం, ఆహారపు అలవాట్లు మార్చుకోవడం వంటివి చేయాలన్నారు. అనంతరం హాస్పిటల్ స్టాఫ్ కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల్లో క్యాన్సర్ పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు.

గోల్ఫ్ సెమీస్‌లో వారియర్స్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (హెచ్‌పీజీఎల్)లో కళింగ వారియర్స్ కాంటినెంటల్ వారియర్స్ మైసా, ఆల్ఫా జట్లు సెమీఫైనల్స్‌లో ప్రవేశించాయి. మంగళవారం గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో జరిగిన క్వార్టర్స్‌లో కళింగ వారియర్స్ 65-15తో రైడర్స్‌పై, కాంటినెంటల్ వారియర్స్ 50-30తో ఎంవైకే స్ట్రయికర్స్‌పై, మైసా 50-35తో రూట్ టీమ్‌పై, ఆల్ఫా 45-35తో మావ్రిక్స్‌పై గెలుపొందాయి.


సెమీస్ చేరిన జట్ల కెప్టెన్లు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌బీఐ మేనేజర్ రామకృష్ణ

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కూకట్‌పల్లి ఎస్‌బీఐ మేనేజర్ రామకృష్ణ సూచించారు. ఈ మేరకు కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ ఇన్ డిజిటల్ ఏజ్ అనే అంశంపై అవగాహన కల్పించారు. లింక్స్, ఓటీపీ, క్యూఆర్ కోడ్ స్కానింగ్, యూపీఐ పేమెంట్ ట్రాన్స్‌ఫర్స్, నెట్‌బ్యాకింగ్, మొబైల్ బ్యాకింగ్, పాస్‌వర్డ్ తదితర వాటిగురించి విపులంగా వివరించారు.

వాట్సాప్‌లో లింక్ క్లిక్ చేశాడు.. హ్యాక్ చేశారు

● రూ.45 వేలు కాజేసిన హ్యాకర్స్

అల్లాపూర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్‌లో నివాసముంటున్న సురేష్ కుమార్ (బాధితుడి విన్నపం మేరకు పేరు మార్చాం) మాదాపూర్‌లో 'కుక్‌గా పనిచేస్తున్నాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన సురేష్ కుమార్ ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3 గంటలకు తనకు వాట్సాప్‌లో వచ్చిన ఓ లింక్‌ను క్లిక్ చేయగా తన ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు నుంచి రూ.5వేలు, నాలుగు సార్లు 10వేలు మొత్తం రూ.45 వేలు కాజేశారు. దీంతో బాధితుడు అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇలా సైబర్ మోసాల బారిన పడినవారు 1930కు ఫోన్ చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

ఓర్వలేకే మోదీపై విమర్శలు


మోతీనగర్‌లో మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ మహేందర్, నాయకులు

కూకట్‌పలి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉపయోగపడేలా బడ్జెట్‌ను ప్రవేశపెడితే కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు ప్రధాని మోదీపై ఓర్వలేక బురదజల్లె ప్రయత్నం చేస్తున్నారని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మంగళవారం మోతీనగర్ ప్రధాని మోదీ చిత్రపటానికి కార్పొరేటర్, బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపైన, మోదీపైన అసత్య ప్రచారాలు చేస్తే బీజేపీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఎర్రస్వామి, నాయకులు మల్లేశ్‌గౌడ్, సద్గుణరెడ్డి, ఐలయ్య, భాస్కర్, సతీష్‌చారి, శ్రీనివాస్, రవిగౌడ్, శోభారాజన్ తదితరులు పాల్గొన్నారు.


ఈనెల 7న హస్మత్‌పేటలో జరిగే గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలకు హాజరు కావాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌కు ఆహ్వానం అందజేస్తున్న ముస్లిం నాయకులు అంజద్ అలీ, సయ్యద్ ముస్తఫా అలీ, ముస్లిం పెద్దలు - బాలానగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి)

'వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లే లక్ష్యం'

దుండిగల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలో 2025 మార్చిలోపు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లు చేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కమిషనర్ ఎస్ వెంకటేశ్వర నాయక్ సిబ్బందికి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ బిల్ కలెక్టర్లు, సిబ్బందితో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అండర్ అసెస్మెంట్, అన్ అసెస్మెంట్‌ను గుర్తించి వాటికి ఆస్తి పన్ను విధించాలన్నారు. ఈరోజు నుంచి ప్రతీరోజు ఉదయం 8 గంటల వరకు పన్నుల వసూళ్ల కోసం అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. సమావేశంలో రెవెన్యూ అధికారి ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది ఉన్నారు.

ఆర్మీ కల్నల్ పేరుతో బురిడీ..

● రూ.1.40 లక్షలు మోసపోయిన డాక్టర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): తాను ఆర్మీ కల్నల్‌ను అని, మెడికల్ సర్టిఫికెట్లు కావాలని వైద్యురాలిని సంప్రదించిన సైబర్ నేరగాడు రూ.1.40 లక్షలు కొల్లగొట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరానికి చెందిన ఓ వైద్యురాలికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి ఆర్మీ కల్నల్‌గా పరిచయం చేసుకున్నాడు. తన వద్ద 90మంది మహిళా క్యాడెట్స్ ఉన్నారని, వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాడు. ఒక్కో అభ్యర్థికి రూ.400చొప్పున మొత్తం రూ.37వేలు ఆన్‌లైన్‌లో పంపిస్తానని నమ్మించాడు. ఆ తర్వాత వైద్యురాలికి వీడియో కాల్ చేశాడు. కల్నల్ డ్రస్‌లో ఉన్న అతడు డాక్టర్ బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని ముందుగా రూ.10 పంపిస్తానని, క్రెడిట్ అయినట్లు కన్ఫమ్ చేస్తే మిగిలిన డబ్బులు చెల్లిస్తానని చెప్పాడు. అదంతా నిజమని నమ్మిన బాధితురాలు బ్యాంకు ఖాతా వివరాలు చెప్పింది. తర్వాత రూ.10 పంపించానని, ఖాతాలో జమయ్యాయో లేదో చెప్పాలని అవతలి వ్యక్తి ఫోన్‌లో అడిగాడు. మెసేజ్‌లు ఓపెన్ చేసిన బాధితురాలు ఎలాంటి డబ్బులుజమ కాలేదని చెప్పింది. తర్వాత బ్యాంకు ఖాతాలను చెక్ చేయగా.. రూ.1,40,972 డెబిట్ అయినట్లు గుర్తించింది. ఎలాంటి ఓటీపీ రాకుండా, ఏ విషయాలు షేర్ చేయకుంగా డబ్బులు డెబిట్ అయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు బ్యాంకు అధికారులను సంప్రదించి నగదు జమ అయిన ఖాతాలను ఫ్రీజ్ చేయించారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం


శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఓయూ అధికారులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి బీకామ్ మొదటి ఏడాది పి.తుల్జా నాయక్, డి.వినోద్, ఆర్.శ్రీనివాస్ ఇంగ్లి‌ష్‌లో శిక్షణ తీసుకున్నారని ప్రిన్సిపాల్ డా.ఎస్. అలివేలు మంగమ్మ తెలిపారు. ఓయూ రెసిడెన్షియల్ ట్రైనింగ్‌లో నెలరోజుల పాటు శిక్షణ పొంది ఇంగ్లిష్ భాష, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరుచుకున్నారని పేర్కొన్నారు. శిక్షణ అందించిన ఓయూ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ ఆచార్యులకు కృజ్ఞతలు, నేర్చుకున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

కన్యకాపరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠాపన


బాలాజీనగర్‌లో నిర్మించిన వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్‌లో నూతనంగా నిర్మించిన వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈనెల 7న ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ కోశాధికారి చిట్టా భాస్కర్ తెలిపారు. 7న సాయంత్రం 4గంటలకు వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు, పరివార దేవతా మూర్తుల ప్రతిష్ఠ విగ్రహాల ఊరేగింపు, 8,9 తేదీల్లో ఉదయం, సాయంత్రం హోమాలు, 10న విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుందన్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ, ఆర్యవైశ్య కూకట్‌పల్లి బస్తీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు హాజరు కావాలని కోరారు.

చెరువుల్లో వ్యర్థాల డంప్.. టిప్పర్ల సీజ్

● ఉందాసాగర్, దేవులపల్లి చెరువు వద్ద ఐదు వాహనాలను పట్టుకున్న హైడ్రా

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.



హైడ్రా బృందాలు పట్టుకున్న టిప్పర్లు

రేపు సమస్యల పరిష్కార వేదిక

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈనెల 6న కేపీహెచ్‌బీలోని సబ్ స్టేషన్ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు ఏడీఈ మాణిక్యాలరావు ఓ ప్రకటనలో తెలిపారు. టీజీఎస్‌పీడీసీఎల్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు ఏమైనా సమస్యలుంటే రాతపూర్వకంగా తెలియజేస్తే అప్పటికప్పుడే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గురువారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సమావేశం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్‌లో భాగంగా చేపట్టనున్న పనుల కోసం బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు సర్దార్‌పటేల్ నగర్, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

కూకట్‌పల్లి రామాలయానికి వెండితొడుగు విరాళం

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో లక్ష్మీదేవి వెండి దర్వాజ (తలుపులు)లకు రాధాకృష్ణమూర్తి దంపతుల చేతులమీదుగా 30కిలోలు అందజేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయం సిబ్బంది పాల్గొన్నారు.

● కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం వార్షిక బ్రహోత్సవాలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు హాజరుకానున్నారు. ఆలయంలో బుధవారం ఉదయం 8 గంలకు నిర్వహిస్తున్న గోపూజలో పాల్గొననున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రష్మీ సందడి



కేపీహెచ్‌బీ నెక్సస్ మాల్‌లో సినీనటి రష్మీ గౌతమ్ సందడి చేసింది. మంగళవారం బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో శ్యాంసంగ్ గెలాక్సీ ఎస్25 ఫోన్‌ను ఆమె ఆవిష్కరించింది. అనంతరం సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేసింది.
- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి)

ప్రగతినగర్ నూతన కార్యవర్గం ఎన్నిక


నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న బాలుయాదవ్

కూకట్‌పలి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బైపోతు తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శిగా బీజేపీ నాయకులు ఏ.విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా ప్రేమ్‌కుమార్, కోశాధికారిగా శివాల రాములు ఘన విజయం సాధించినట్లు కార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. తమపై నమ్మకం ఉంచి తమ విజయానికి సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. అస్‌బెస్టాస్ కాలనీ సొసైటీలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ వారిని అభినందించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌యాదవ్, భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి, నర్సింహ, సంపంపత్ పాల్గొన్నారు.

'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' రాష్ట్ర కమిటీ ఎన్నిక


అభివాదం చేస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులు

ఉస్మానియా యనివర్సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా మంగళవారం లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ (తెలంగాణ న్యాయ వేదిక) రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా దూస గౌరీశం, ప్రధాన కార్యదర్శిగా జి. కరణ్, ఉపాధ్యక్షుడిగా నరేష్ కుమార్, సహాయ కార్యదర్శిగా శ్రవణ్, కోశాధికారిగా జనార్ధన్‌ను ఎన్నుకున్నారు. కాసీం, మధులను ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నియమించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు దూస గౌరీశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, మన హక్కులను కాపాడటానికి, న్యాయం కోసం పోరాడటానికి 'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘం నేతలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజారంజక బడ్జెట్ : రవికుమార్ యాదవ్



పీఎం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్

గచ్చిబౌలి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజక బడ్జెట్ అని శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మసీదుబండలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 12వ పూర్తిస్థాయి బడ్జెట్ అని, 2014 నుంచి ఎన్నో సంస్కరణలు, కీలక నిర్ణయాలు తీసుకున్నారని, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల రంగాల్లో ఫలాలు కనబడుతున్నాయన్నారు. 95శాతం పథకాలు తెలంగాణకు లబ్ధి చేకూరుస్తున్నాయన్నారు. పేద, మధ్యతరగతి వారి కోసం రూ. 12లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు, పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు వంటివి ప్రకటించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగులుగౌడ్, ఎల్లేష్, అంజనేయులు సాగర్, కిషోర్, ఆకుల లక్ష్మణ్, మాణిక్‌రావు, రమణయ్య, సత్యనారాయణ, శ్రీశైలం, వెంకటస్వామిరెడ్డి, రమేష్, శ్రీనివాస్‌యాదవ్, రవినాయక్, రాజు, గణేష్‌ముదిరాజ్, శివారెడ్డి, బాబుముదిరాజ్, ప్రేమ్, శ్రీనివాస్‌యాదవ్, కుమార్‌యాదవ్, రాయల్ పాల్గొన్నారు.

హైదర్‌నగర్‌లో..

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా హైదర్‌నగర్ హెచ్‌ఎంటీ శాతవాహన నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో పీఎం మోదీ చిత్రపటానికి చార్టర్డ్ అకౌంటెంట్ ఎస్.కృష్ణ, జలకన్య సర్కిల్ వద్ద బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్‌యాదవ్, నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సీహెచ్‌వీ చారి, అరుణ్‌కుమార్, సైదులు, సీతారామరాజు, శ్రీనివాస్, దుర్గా రాజేశ్వరి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి నవరాత్రి పూజలు

ఖేల్‌కాలనీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని మురళీకృష్ణస్వామి ఆలయంలో శ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విశేష పూజలు జరిగాయి. శ్యామలాదేవి అమ్మవారికి కుంకుమార్చన, విశేష ఫల పంచామృతాభిషేకం, సహస్రనామ పారాయణం యాగకర్తలు భార్గవ్ జితేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారికి నిత్యపూజలతో పాటు అభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చనలు జరిగాయి. యాగశాలలో జరిగిన భూ వరాహస్వామి హోమం కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



సారిక శ్యామలాదేవి అవతారంతో దర్శనమిచ్చిన అమ్మవారు

ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

ఖేల్‌కాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ మ్యాక్ సొసైటీ కాలనీలోని పంచముఖి ఆంజనేయస్వామి ఆలయ పదవ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి సింధూరార్చన, తమలపాకులతో ఆకుపూజ, అభిషేకాలు, అర్చనలు జరిగాయి. కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఉత్సవంలో పాల్గొని పూజలు చేశారు. సామూహిక హనుమాన్ చాలీసా పఠనం, వేద పారాయణం తదితర పూజలు జరిగాయి.

చెరువుల్లో వ్యర్థాలు డంప్ చేస్తోన్న టిప్పర్లు సీజ్

- ఉందాసాగర్, దేవులపల్లి చెరువు వద్ద వాహనాలను పట్టుకున్న హైడ్రా



హైడ్రా బృందాలు పట్టుకున్న టిప్పర్లు

హైదరాబాద్ సిటీ/పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్‌ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

ఆహ్లాదంగా.. మల్కం చెరువు

సందర్శకులను ఆకట్టుకుంటున్న పచ్చని చెట్లు, పరిసరాలు



రాయదుర్గం మల్కం చెరువు అందాలు







రాయదుర్గం, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి రాయదుర్గంలోని మల్కం చెరువు అందాలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గంలో పాత ముంబై జాతీయ రహదారి పక్కనే ఉండడంతో ఈ మార్గంలో వెళ్లే వారికి ఆకర్షణగా నిలుస్తోంది. దీనికి గొలుసు కట్టు చెరువు అనే పేరు కూడా ఉంది. ఈ చెరువుకు గతంలో ఉన్న చరిత్రను మరింత చాటిచెప్పేలా అధికారులు సుందరీకరించారు. ఈ చెరువు సుందరీకరణ కన్నా ముందే రూ. 65 లక్షలతో నగరంలోనే మొదటి గణేష్ విగ్రహాల నిమజ్జన కోనేరును ఇక్కడ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చారు. తర్వాత రూ. 80కోట్లతో అపర్ణ నిర్మాణ సంస్థ, జీహెచ్‌ఎంసీ, నీటిపారుదల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చెరువును పూర్తిస్థాయిలో సుందరీకరణ చర్యలు చేపట్టింది. ఒకప్పుడు ఈ చెరువులో చేపలు పట్టి విక్రయించే మత్స్య కారులతో సందడగా ఉండేది. చెరువులో పిచ్చి మొక్కలు, కంప చెట్లు, అపరిశుభ్రతకు అవాసంగా ఉండేది. కానీ, సుందరీకరణ తర్వాత ఇప్పుడది ఉదయం, సాయంత్రం సందర్శకులు, వాకర్స్‌తో కోలాహలంగా మారింది. కనువిందు చేసేలా గ్రీనరీని తీర్చిదిద్దారు. చెరువు చుట్టూ వాకింగ్, సైకిల్ ట్రాక్‌లు దర్శనమిస్తున్నాయి.పెన్సింగ్, లైటింగ్ ఏర్పాటు చేశారు.

మత్స్యకారులు, సందర్శకుల డిమాండ్

చేపలు పెంచి వాటిని పట్టుకొని విక్రయించే అవకాశం కల్పించాలని మత్స్యకారులు కోరుతున్నారు. చెరువులోంచి వచ్చే దుర్వాసనను పూర్తిగా ఆరికట్టాలని పరిశుభ్రమైన వాతావరణంలో వాకింగ్ చేసే అవకాశం కల్పించాలని వాకర్స్ కోరుతున్నారు.

- అదేవిధంగా యాంపీ థియేటర్, బోటింగ్ సౌకర్యం, యోగా సెంటర్, పౌంటెన్లు వంటి వాటిని త్వరగా ఏర్పాటు చేయాలని సందర్శకులు కోరుతున్నారు.
- మురుగు శుభ్రం చేసి చెరువులోకి వదలకుండా కేవలం వర్షాలతోనే ఇందులో నీరు నిల్వ ఉండేలా చూడాలని సందర్శకులు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఎల్లమ్మ చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్లమ్మచెరువు సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నాయన్నారు. గుర్రపుడెక్క తొలగింపు పనుల్లో వేగం పెంచాలని, త్వరగా పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గుర్రపుడెక్క మళ్లీ రాకుండా చర్యలు తీసుకోవాలని, గుర్రపుడెక్క తొలగింపు ద్వారా చెరువు కలుషితం కాకుండా, దోమలు నిల్వ లేకుండా ఉంటాయని ఆయన తెలిపారు. మురుగునీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువుచుట్టూ ఫెన్సింగ్ అలుగు నిర్మాణం చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

- హైదర్‌నగర్ డివిజన్ హెచ్‌ఎంటీ శాతవాహననగర్ కాలనీలో కోఆపరేటీవ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన అసోసియేషన్ సభ్యులను ఆయన సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.



గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

దీనికి స్పందించిన ఆయన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు రామకోటేశ్వరరావు, మెంబర్లు బాబురావు, యాదిరెడ్డి, రాజు, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులు

'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' రాష్ట్ర కమిటీ ఎన్నిక

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా మంగళవారం లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ (తెలంగాణ న్యాయవేదిక) రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా దూస గౌరీశం, ప్రధాన కార్యదర్శిగా జి. కరణ్, ఉపాధ్యక్షుడిగా నరేష్ కుమార్, సహాయ కార్యదర్శిగా శ్రవణ్, కోశాధికారిగా జనార్దన్‌ను ఎన్నుకున్నారు. కాసీం, మధులను ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నియమించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు దూస గౌరీశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, మన హక్కులను కాపాడటానికి, న్యాయం కోసం పోరాడటానికి 'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘం నేతలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సరస్వతీ విద్యామందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): సరస్వతీ విద్యామందిర్‌లో 1998-99లో పదోతరగతి చదువుకున్న నాటి విద్యార్థులు ఒక్కచోటకు చేరారు. నాటి బాల్యస్మృతులను గుర్తుకు తెచ్చుకొంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం కళ్యాణ్‌నగర్‌లోని పాఠశాలలో నిర్వహించారు. విజ్ఞానభారతి స్వచ్ఛంద సేవాసంస్థ (విద్యారంగం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతీ విద్యామందిర్ బాలానగర్ విభాగం కళ్యాణ్‌నగర్‌లో 1983లో ప్రారంభమైంది. పాఠశాల ప్రారంభం నుంచి 42 సంవత్సరాల ప్రస్థానంలో బోధకురాలు సుజాత ఎంతోమంది విద్యార్థులకు విద్యాలయం ద్వారా కొత్త జీవితాన్ని అందించిందని పూర్వ విద్యార్థులు తెలిపారు. విజ్ఞాన భారతి ప్రధాన కార్యదర్శి ఎస్.పాపారావు మాట్లాడుతూ.. మాతృభాషను మర్చిపోకుండా జీవిత ప్రస్థానానికి ఉపయోగపడే అన్ని విద్యలను నేర్చుకుంటూ వికసిత భారత్-2047 లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సరస్వతీ విద్యామందిర్‌లో అనేక సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించిన హైమావతి, గిరిజాకుమారి, నాగమణి, సంధ్యారాణి, లక్ష్మీ కోటేశ్వరి, విమల, నాగ్యజ్యోతి, అరుంధతి, రేఖ, వీవీరావు, వెంకటేశ్వరరావును పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో కోశాధికారి కె.యుగందర్, విజ్ఞాన భారతి న్యాయ సలహాదారులు రామకృష్ణమా చార్యులు పాల్గొన్నారు. రేపటి బంగారు భవిష్యత్తుకు విద్యుత్ రవాణా సాధనాలు ఉపయోగించాల్సిన ఆవశ్యకత వివరిస్తూ ఎ.డీ.ఎమ్.ఎస్ కంపెనీ ప్రతినిధులు అనిల్‌కుమార్ బృందం నిర్వహించిన మిమిక్రీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ హిల్స్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు అధికారులు తెలిపారు. భాగ్యనగర్, కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్డు, కళామందిర్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

- కేవీ పద్మావతి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి 1.30 గంటల వరకు శంషిగూడ, ఎన్టీఆర్‌నగర్, కేటీఆర్‌కాలనీ, పీజేఆర్‌నగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు 1224 దరఖాస్తులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు పెద్దసంఖ్యలో వస్తున్నాయి. ప్రజలు ప్రజాపాలన సేవా కేంద్రాలకు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ దరఖాస్తులు అందజేస్తున్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలో 529, గచ్చిబౌలి డివిజన్ 19, శేరిలింగంపల్లి 248, మొత్తం 796 దరఖాస్తులు వచ్చినట్లు ఉప కమిషనర్ ముకుందారెడ్డి తెలిపారు. రెండు రోజుల్లో 1,224 దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

గోల్ఫ్ సెమీస్‌లో వారియర్స్



సెమీస్ చేరిన జట్ల కెప్టెన్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ (హెచ్‌పీజీఎల్)లో కళింగ వారియర్స్, కాంటినెంటల్ వారియర్స్ మైసా, ఆల్ఫా జట్లు సెమీ ఫైనల్స్‌లో ప్రవేశించాయి. మంగళవారం గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్‌లో జరిగిన క్వార్టర్స్‌లో కళింగ వారియర్స్ 65-15తో రైడర్స్‌పై, కాంటినెంటల్ వారియర్స్ 50-30తో ఎంవైకే స్ట్రయికర్స్‌పై, మైసా 50-35తో రూట్ టీమ్‌పై, ఆల్ఫా 45-35తో మ్యాట్రిక్స్‌పై గెలుపొందాయి.

ఆర్మీ కల్నల్ పేరుతో బురిడీ..

- రూ.1.40 లక్షలు పోగొట్టుకున్న డాక్టర్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): తాను ఆర్మీ కల్నల్‌ను అని, మెడికల్ సర్టిఫికెట్లు కావాలని వైద్యురాలిని సంప్రదించిన సైబర్ నేరగాడు రూ.1.40 లక్షలు కొల్లగొట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరానికి చెందిన ఓ వైద్యురాలికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి ఆర్మీ కల్నల్‌గా పరిచయం చేసుకున్నాడు. తన వద్ద 90 మంది మహిళా క్యాడెట్స్ ఉన్నారని, వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాడు. ఒక్కో అభ్యర్థికి రూ.400 చొప్పున మొత్తం రూ.37వేలు ఆన్‌లైన్‌లో పంపిస్తానని నమ్మించాడు. ఆ తర్వాత వైద్యురాలికి వీడియో కాల్ చేశాడు. కల్నల్ డ్రెస్‌లో ఉన్న అతడు డాక్టర్ బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని ముందుగా రూ.10 పంపిస్తానని, క్రెడిట్ అయినట్లు కన్ఫమ్ చేస్తే మిగిలిన డబ్బులు చెల్లిస్తానని చెప్పాడు. అదంతా నిజమని నమ్మిన బాధితురాలు బ్యాంకు ఖాతా వివరాలు చెప్పింది. ఆ తర్వాత రూ.10 పంపించానని, ఖాతాలో జమయ్యాయో లేదో చెప్పాలని అవతలి వ్యక్తి ఫోన్‌లో అడిగాడు. మెసేజ్‌లు ఓపెన్ చేసిన బాధితురాలు ఎలాంటి డబ్బులు జమ కాలేదని చెప్పింది. తర్వాత బ్యాంకు ఖాతాలను చెక్ చేయగా.. రూ.1,40,972లు డెబిట్ అయినట్లు గుర్తించింది. ఎలాంటి ఓటీపీ రాకుండా, ఏ విషయాలు షేర్ చేయకుండా డబ్బులు డెబిట్ అయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు బ్యాంకు అధికారులను సంప్రదించి నగదు జమ అయిన ఖాతాలను ఫ్రీజ్ చేయించారు.

ఘనంగా రథసప్తమి వేడుకలు



సూర్యప్రభ వాహనంపై ఊరేగింపుగా భక్తులకు దర్శనమిస్తున్న శ్రీనివాసుడు

ఖేల్‌కాలనీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రత్యక్ష భగవానుడిగా నిత్య పూజలందుకుంటున్న సూర్యదేవుడికి భక్తులు అఖండ నీరాజనాలు పలికారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా మంగళవారం పలు ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. భెల్ టౌన్‌షిప్, విద్యుత్‌నగర్, ఎల్‌ఐజీ, ఎంఐజీ కాలనీల్లోని ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. బీహెచ్‌ఈఎల్ కాలనీలో వేంకటేశ్వర, యోగేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీనివాసుడికి ప్రత్యేకాభిషేకాలు, పూజలు జరిగాయి. శ్రీసూర్య హోమం, పంచాంమృతాభిషేకం చేశారు. నవగ్రహ మండపంలోని సూర్య భాగవానుడి మూల విగ్రహానికి విశేష అభిషేకాలు, అర్చనలు, పంచామృతాభిషేకం నిర్వహించారు. సూర్యప్రభ వాహనంపై శ్రీనివాసుడి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి ఆలయ పుర వీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగించారు. లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారికి విశేష పుష్పార్చనలు, అభిషేకాలు జరిగాయి. మురళీకృష్ణ ఆలయంలో సూర్యభగవానుడికి పూజలు నిర్వహించారు. సూర్యమండలం ఏర్పాటు చేసి శివాలయంలో బిల్వార్చన, సహస్రనామ పారాయణం తదితర పూజలు జరిగాయి. ఎంఐజీ కాలనీ రామాలయంలో సీతారామచంద్ర స్వామికి విశేష ఫల పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి.

నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో..

రాయదుర్గం: గచ్చిబౌలి నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లోని రంగనాథస్వామి ఆలయ వార్షికోత్సవం సదంర్భంగా మంగళవారం పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం 7.30 గంటలకు బాలభోగం, 10 గంటలకు అర్చన, 12 గంటలకు బలహరణ, సాయంత్రం ఆరాధన, సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, రాత్రి 7 గంటలకు పల్లకీ సేవ, నీరాజనం వంటి పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు ఈనెల 11వరకు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పరిసర కాలనీల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చారు.



నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో రంగనాథస్వామి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు



మురళీకృష్ణ ఆలయంలో చేపట్టిన సూర్యమండల పూజలు, రథసప్తమి వేడుకలు



పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్ ఉషోదయట వర్స్ లోని బీజేపీ కార్యాలయంలో కేంద్ర బడ్జెట్ పైన హర్షం వ్యక్తం చేస్తూ భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి బీజేపీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. నియోజకవర్గం డివిజన్లలోని వివిధ ప్రాంతాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బక్కా శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రవి, సూరారం డివిజన్ అధ్యక్షుడు కేశవ్‌యాదవ్, స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ దీపక్ అంబేకర్, రాష్ట్ర నాయకులు పత్తి రఘుపతి, చెంది శ్రీనివాస్, దారం సాయికుమార్, రాజేష్‌చారి, సురేష్‌గౌడ్, సైదులు పాల్గొన్నారు.

ప్రజాపాలనలో దూసుకుపోతున్న ప్రభుత్వం



ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొంటున్న శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం దూసుకుపోతుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద రోజువారి కార్యచరణలో భాగంగా పలువురిని కలసి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమం, ప్రజాపాలనలో ప్రభుత్వం ప్రగతిపథంలో నడుస్తోందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో గణనీయమైన వృద్ధిని సాధించిందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లే లక్ష్యం



వార్డు ఆఫీసర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన కమిషనర్

దుండిగల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీలో 2025 మార్చి లోపు వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లు చేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కమిషనర్ ఎన్ వెంకటేశ్వర నాయక్ సిబ్బందికి సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ బిల్ కలెక్టర్లు, సిబ్బందితో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అండర్ అసెస్మెంట్, ఆన్ అసెస్మెంట్‌ను గుర్తించి వాటికి ఆస్తి పన్ను విధించాలన్నారు. ఈ రోజు నుంచి ప్రతీ రోజు ఉదయం 8 గంటల వరకు పన్నుల వసూళ్ల కోసం అందరూ ఫీల్డ్‌లో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ రివ్యూ సమావేశంలో రెవెన్యూ అధికారి ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది ఉన్నారు.

చింతల్ మెయిన్ రోడ్డులో ప్రమాదకరంగా గుంత



చింతల్ మెయిన్ రోడ్డు పక్కన ఏర్పడిన గుంతలో నిలిచిన నీరు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ ప్రధాన రహదారి పక్కన ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. సర్కిల్ కార్యాలయం నుంచి చింతల్ హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి మూలమలుపు ఈ పరిస్థితి నెలకొంది. ప్రసూననగర్, పద్మానగర్ ఫేజ్-2, వాజ్‌పాయినగర్, ఎల్లమ్మ దేవాలయం, ఇంద్రసింగ్‌నగర్‌తో పాటు సుమారు 30 కాలనీల వాహనదారులు ఈ రోడ్డు మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. గుంత వల్ల అదుపుతప్పి వాహనదారులు పడిపోతున్నారని స్థానికులు తెలుపుతున్నారు. తక్షణ మరమ్మతుల బృందాలు ఉన్నప్పటికీ పనులు చేయించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గుంతను పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి సబ్‌స్టేషన్‌లోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. స్టీల్ సిటీ, దూలపల్లి, స్టీల్‌సిటీ ఎఫ్‌డీఆర్ ఫ్యాబ్రికేషన్ తదితర ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి 2 వరకు నేడు విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పార్టీ పురోభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



నూతన అధ్యక్షుడు శ్రీనివాస్‌ను సన్మానించిన మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ

దుండిగల్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా రూరల్ నూతన అధ్యక్షునిగా నియమితులైన బుద్ది శ్రీనివాస్‌ను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు, బౌరంపేట మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ మంగళవారం ఆయనను కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ బుద్ది శ్రీనివాస్ బీజేపీలో కొనసాగుతూ ఆయన చేసిన సేవలను గుర్తించి, జిల్లా అధ్యక్ష పదవి లభించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన అధ్యక్షునిగా నియమితులైన బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పురోభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.

జంట సర్కిళ్లలో

డ్రైనేజీ.. లీకేజీలు

దుర్గంధంతో ప్రజల ఇబ్బందులు



పద్మానగర్ రోడ్డులో పారుతున్న మురుగునీరు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య వ్యవస్థ పడకేసిందనే చెప్పుకోవచ్చు. చింతల్ కాలనీలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. చింతల్ రాయల్ కళాశాల ఎదురు రోడ్డులో గత కొన్ని రోజులుగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ శిథిలమైంది. వెరసి అందులో నుంచి మురుగంతా రోడ్డుపై పారుతోంది. సంవత్సరాల క్రితం వేసిన చిన్న పైప్‌లైన్ వల్లే ఈ సమస్య ఉత్పన్నమవుతోందని స్థానికులు తెలుపుతున్నారు. నిత్యం మురుగు రోడ్డుపై పారడం వల్ల దుర్గంధం వెదజల్లుతోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఇంటి నంబర్ 5-426 ఎదురుగా ఉన్న మ్యాన్‌హోల్ నుంచి మురుగు ఉబికి వస్తోంది. అదేవిధంగా సాయి ప్రవీణ్ మోటర్ డ్రైవింగ్ స్కూల్ చౌరస్తాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. పారిశుధ్య సిబ్బందికి ఫిర్యాదు చేసినా ప్రయోజనంలేదని కాలనీ వాసులు వారిపై మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని చింతల్ వాసులు కోరుతున్నారు.

పద్మానగర్‌లోనూ..

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేజ్-2 రింగురోడ్డుకు దక్షిణం వైపున డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి లీకేజీ అవుతోంది. అదేవిధంగా పశ్చిమ వైపు డ్రైనేజీ పరిస్థితి ఇంతే. ప్రధాన రహదారి కావడంతో స్థానికులు, వాహనదారులు మురుగులోంచి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. దుర్గంధ పూరిత వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు అధికారులు ఓ మ్యాన్‌హోల్‌ను తవ్వి వదిలేశారు. దీంతో కొద్దిగా లీకయ్యే మురుగు అధికమైందని స్థానికులు తెలుపుతున్నారు. ఉన్నతాధికారులు కాలనీపై దృష్టి పెట్టాలని, సమస్యను పరిష్కరించకుంటే నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

సమన్వయంతో పరిష్కరిస్తాం

ఈ విషయంపై జలమండలి అధికారి అశోక్‌ను వివరణ కోరగా మురుగునీటి సమస్య తన దృష్టికి రాలేదన్నారు. సంబంధిత శాఖాధికారులను సమన్వయం చేసుకుని సమస్యను పరిష్కరిస్తామన్నారు.

- జలమండలి అధికారి అశోక్



చింతల్‌లో ఓ ఇంటి వద్ద మ్యాన్‌హోల్ నుంచి లీకవుతున్న మురుగు



సాయిప్రవీణ్ మోటర్ డ్రైవింగ్ స్కూల్ ఎదురు రోడ్డుపై పారుతున్న మురుగునీరు

ఆర్మీ కల్నల్ పేరుతో బురిడీ..

- **రూ.1.40 లక్షలు పోగొట్టుకున్న డాక్టర్**

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): తాను ఆర్మీ కల్నల్‌ను అని, మెడికల్ సర్టిఫికెట్లు కావాలని వైద్యురాలిని సంప్రదించిన సైబర్ నేరగాడు రూ.1.40 లక్షలు కొల్లగొట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరానికి చెందిన ఓ వైద్యురాలికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి ఆర్మీ కల్నల్‌గా పరిచయం చేసుకున్నాడు. తన వద్ద 90 మంది మహిళా క్యాడెట్స్ ఉన్నారని, వారికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మెడికల్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరాడు. ఒక్కో అభ్యర్థికి రూ.400 చొప్పున మొత్తం రూ.37వేలు ఆన్‌లైన్‌లో పంపిస్తానని నమ్మించాడు. ఆ తర్వాత వైద్యురాలికి వీడియో కాల్ చేశాడు.

కల్నల్ డ్రస్‌లో ఉన్న అతడు డాక్టర్ బ్యాంకు ఖాతా వివరాలు తీసుకుని ముందుగా రూ.10 పంపిస్తానని, క్రెడిట్ అయినట్లు కన్ఫమ్ చేస్తే మిగిలిన డబ్బులు చెల్లిస్తానని చెప్పాడు. అదంతా నిజమని నమ్మిన బాధితురాలు బ్యాంకు ఖాతా వివరాలు చెప్పింది. ఆ తర్వాత రూ.10 పంపించానని, ఖాతాలో జమయ్యాయో లేదో చెప్పాలని అవతలి వ్యక్తి ఫోన్‌లో అడిగాడు. మెసేజ్‌లు ఓపెన్ చేసిన బాధితురాలు ఎలాంటి డబ్బులు జమ కాలేదని చెప్పింది. తర్వాత బ్యాంకు ఖాతాలను చెక్ చేయగా.. రూ.1,40,972లు డెబిట్ అయినట్లు గుర్తించింది. ఎలాంటి ఓటీపీ రాకుండా, ఏ విషయాలు షేర్ చేయకుండా డబ్బులు డెబిట్ అయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు బ్యాంకు అధికారులను సంప్రదించి నగదు జమ అయిన ఖాతాలను ఫ్రీజ్ చేయించారు.

నిరుపయోగంగా పార్కు

- గోల్డెన్‌హిల్స్ పార్కులో విరిగిపోయిన పరికరాలు
- కూలిపోయిన షెడ్డు



కూలిపోయిన వాకర్ షెడ్డు





నిజాంపేట్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ సాయినగర్ రాజీవ్‌గృహకల్ప మధ్యలోని ప్రశాంతి గోల్డెన్‌హిల్స్ ప్రాంతంలో ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పార్కు నిరుపయోగంగా మారింది. దీనిని వీరనారి ఐలమ్మ పార్కు అని కూడా పిలుస్తారు. మూడు సంవత్సరాల క్రితం స్థానిక ప్రజల సౌకర్యార్థం ఈ పార్కును మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేశారు. కానీ కొద్ది కాలానికే ఆ పార్కులో ఆటలు, జిమ్ పరికరాలు పనికిరాకుండా పోయాయి. దాని నిర్వహణపై అధికారులు, స్థానికులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ పెట్టకపోవడంతో ఇలా తయారైంది. పార్కులో జిమ్ పరికరాలు ఎందుకూ పనికిరాకుండా పడి ఉన్నాయి. దీంతో లక్షలు వెచ్చించి ఖర్చు పెట్టిన పార్కు ప్రజలకు ఉపయోగం లేకుండాపోతోంది. చిన్నారులు ఆడుకునే జారుడు బల్లకు రంధ్రాలు పడి ఆడుకోలేని పరిస్థితి నెలకొంది. అలాగే యువకులు వినియోగించే జిమ్ పరికరాలు తుప్పుపట్టి నిరుపయోగంగా మూలనపడి ఉన్నాయి. ఈ విషయమై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. వృద్ధులు సాయం సమయంలో వాకింగ్‌కి రావలన్నా నడవడానికి సరైన ట్రాక్, సేదతీరడానికి ఎలాంటి వసతులు లేవు. చిన్నారులు సెలవు దినాల్లో ఇక్కడకు వచ్చి ఆడుకోవాలన్నా సరైన ఆట పరికరాలు లేవు. కనీసం ఇప్పటికైనా అధికారులు ఈ పార్కును వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

పార్కును వృద్ధిలోకి తీసుకురావాలి

గతంలో ఈ పార్కు పిల్లలకు, వృద్ధులకు చాలా ఉపయోగకరంగా ఉండేది. సరైన నిర్వహణ లేని కారణంగా పార్కులో పరికరాలన్నీ విరిగిపోయి, తుప్పుపట్టి పోతున్నాయి. జిమ్ పరికరాలైతే ఎక్కడికక్కడ ఊడిపోతున్నాయి. పార్కులో వృద్ధుల కోసం నిర్మించిన షెడ్డు కూలిపోయింది. ఈ విషయమై అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. కనీసం ప్రత్యేక అధికారుల పాలనలోనైనా ఈ పార్కును వృద్ధిలోకి తీసుకురావాలి.



- దీపక్, స్థానికుడు



వేణు గోపాల్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు హన్మంతరావు, శ్రీశైలంగౌడ్‌లు

ఆదుకునేందుకు కృషి చేస్తాం : మాజీ ఎమ్మెల్యేలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్‌రెడ్డి మరణం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, కూన శ్రీశైలంగౌడ్‌లు అన్నారు. కొంపల్లి మున్సిపల్ రాయల్ పార్కులోని శ్రీరెసిడెన్సీలో నివాసం ఉండే వేణుగోపాల్‌రెడ్డి ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు మంగళవారం మున్సిపల్ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ గోపాల్‌రెడ్డి మరణం వారి కుటుంబానికి తీరని లోటని ప్రభుత్వం తరుపున ఆదుకునేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బి. ప్రశాంత్‌గౌడ్, బి. కిషోర్‌రెడ్డి, దేవేందర్, రాజు, రాజేష్, పూర్ణచందర్ రావు, శ్రీనివాస్‌యాదవ్, శివకుమార్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

చెరువుల్లో వ్యర్థాలు డంప్ చేస్తోన్న టిప్పర్లు సీజ్

- **ఉందాసాగర్, దేవులపల్లి చెరువు వద్ద వాహనాలను పట్టుకున్న హైడ్రా**



హైడ్రా బృందాలు పట్టుకున్న టిప్పర్లు

హైదరాబాద్ సిటీ/పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్‌ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తోన్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ఎక్సకవేటర్‌నూ పట్టుకున్నారు. అనంతరం బండ్లగూడ పోలీస్‌స్టేషన్‌లో వాహనాలు, డ్రైవర్ క్లీనర్‌ను అప్పగించి వారిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవులపల్లి (సమర్‌కుంట) చెరువులో మట్టి పోస్తోన్న మరో లారీని పట్టుకున్నారు. వాహనం, డ్రైవర్, క్లీనర్‌ను పోలీసులకు అప్పగించారు. వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, ఇతర వ్యర్థాలు పోస్తే కేసులు నమోదు చేస్తామని, అన్ని ప్రాంతాల్లో హైడ్రా బృందాల నిఘా ఉందని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు.

వాట్సాప్‌లో లింక్ క్లిక్ చేశాడు.. హ్యాక్ చేశారు

- **రూ.45 వేలు కాజేసిన హ్యాకర్స్**

అల్లాపూర్, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్‌లో నివాసముంటున్న సురేష్ కుమార్ (బాధితుడి విన్నపం మేరకు పేరు మార్చాం) మాదాపూర్‌లో కుక్‌గా పనిచేస్తున్నాడు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన సురేష్ కుమార్ ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3 గంటలకు తనకు వాట్సాప్‌లో వచ్చిన ఓ లింక్‌ను క్లిక్ చేయగా తన ఎస్‌బీఐ క్రెడిట్ కార్డు నుంచి రూ.5వేలు, నాలుగు సార్లు 10వేలు మొత్తం రూ.45 వేలు కాజేశారు. దీంతో బాధితుడు అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇలా సైబర్ మోసాల బారిన పడినవారు 1930కు ఫోన్ చేస్తే తక్షణ చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



అభివాదం చేస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులు

'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' రాష్ట్ర కమిటీ ఎన్నిక

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 4 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా మంగళవారం లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ (తెలంగాణ న్యాయవేదిక) రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా దూస గౌరీశం, ప్రధాన కార్యదర్శిగా జి. కరణ్, ఉపాధ్యక్షుడిగా నరేష్ కుమార్, సహాయ కార్యదర్శిగా శ్రవణ్, కోశాధికారిగా జనార్దన్‌ను ఎన్నుకున్నారు. కాసీం, మధులను ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నియమించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు దూస గౌరీశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, మన హక్కులను కాపాడటానికి, న్యాయం కోసం పోరాడటానికి 'లీగల్ ఫోరం ఫర్ తెలంగాణ' ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యులు, న్యాయవాదులు, విద్యార్థి సం ఘం నేతలు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

సరస్వతీ విద్యామందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 4(ఆంధ్రజ్యోతి): సరస్వతీ విద్యామందిర్‌లో 1998-99లో పదోతరగతి చదువుకున్న నాటి విద్యార్థులు ఒక్కచోటకు చేరారు. నాటి బాల్యస్మృతులను గుర్తుకు తెచ్చుకొంటూ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం కళ్యాణ్‌నగర్‌లోని పాఠశాలలో నిర్వహించారు. విజ్ఞానభారతి స్వచ్ఛంద సేవాసంస్థ (విద్యారంగం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సరస్వతీ విద్యామందిర్ బాలానగర్ విభాగం కళ్యాణ్‌నగర్‌లో 1983లో ప్రారంభమైంది. పాఠశాల ప్రారంభం నుంచి 42 సంవత్సరాల ప్రస్థానంలో బోధకురాలు సుజాత ఎంతోమంది విద్యార్థులకు విద్యాలయం ద్వారా కొత్త జీవితాన్ని అందించించారని పూర్వ విద్యార్థులు తెలిపారు. విజ్ఞాన భారతి ప్రధాన కార్యదర్శి ఎన్.పాపారావు మాట్లాడుతూ.. మాతృభాషను మర్చిపోకుండా జీవిత ప్రస్థానానికి ఉపయోగపడే అన్ని విద్యలను నేర్చుకుంటూ వికసిత భారత్-2047 లక్ష్యాలను చేరుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సరస్వతీ విద్యామందిర్‌లో అనేక సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించిన హైమావతి, గిరిజాకుమారి, నాగమణి, సంధ్యారాణి, లక్ష్మీ కోటేశ్వరి, విమల, నాగ్యజ్యోతి, అరుంధతి, రేఖ, పీవీ రావు, వెంకటేశ్వరరావును పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో కోశాధికారి కె.యుగందర్, విజ్ఞాన భారతి న్యాయ సలహాదారులు రామకృష్ణమాచార్యులు పాల్గొన్నారు. రేపటి బంగారు భవిష్యత్తుకు విద్యుత్ రవాణా సాధనాలు ఉపయోగించాల్సిన ఆవశ్యకత వివరిస్తూ ఎ.డీ.ఎమ్.ఎస్ కంపెనీ ప్రతినిధులు అనిల్‌కుమార్ బృందం నిర్వహించిన మిమిక్రీ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మర్యాద పూర్వక కలయిక



నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డిని పురపాలక సంఘం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బీ ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు జిమ్మి దేవేందర్, గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, అంజనేయులు, మరికొంతమంది ఉన్నారు.

- పేట్‌బషీరాబాద్ (ఆంధ్రజ్యోతి)

ఆహ్వానపత్రిక అందజేత



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ మెట్టుకానీగూడ, రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగే శ్రీమల్లికార్జునస్వామి జాతరకు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డిని కలసి జాతరకు ముఖ్యఅతిథులుగా పాల్గొనాలని ఆహ్వానపత్రిక అందజేశారు. పత్రిక అందజేసిన వారిలో నాగేష్, యాదయ్య, గోపాల్, అంజి, శ్రీను, శ్రీశైలంయాదవ్‌లు ఉన్నారు.

- షాపూర్‌నగర్ (ఆంధ్రజ్యోతి)

శుభాకాంక్షలు



దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్ వెంకటేశ్వర నాయక్‌ను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య, బండ మహేందర్‌లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

- దుండిగల్ (ఆంధ్రజ్యోతి)

ప్రత్యేక పూజలు



జగద్గిరిగుట్ట శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి 54వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిని చల్లగా చూడాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

- జగద్గిరిగుట్ట, (ఆంధ్రజ్యోతి)